నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | ఫిబ్రవరి 5, 2025 | www.navatelangana.com

క్షయవ్యాధి పరీక్షల సంఖ్యను పెంచాలి

• జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో క్షయ వ్యాధి పరీక్షల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగులకు చేయూతనివ్వడం, టీబి పై అవగాహన కల్పించడం. 100 రోజుల (నిక్షయ్ శిబిరం) టి.బి. ను ముందుగా గుర్తించుటకు అవసరమైన ఎక్స్ రే లను పెంచాలని, ఎన్.టి.ఈ.పి. సిబ్బంది వీలైనంత ఎక్కువ మంది ప్రజలకు పరీక్షలు చేసేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. టి.బి. వ్యాధి ఉన్నట్లు రోగులకు పరీక్షించే ఎక్స్ రే , ఎన్.ఎ.ఎ.టి. పరీక్షల సంఖ్య జిల్లాలో చాలా తక్కువగా వుందని రాష్ట్ర కమిషనర్ ద్వారా వచ్చిన లేఖలో వుందని కలెక్టర్ తెలిపారు. అందుకు నిక్షయ్ పోర్టల్ లో సమస్యలు ఉన్నాయని అందుకే డేటా అప్లోడ్ చేయడానికి ఆలస్యం అయిందని, ఈ సమస్యను పరిష్కరించుకుని త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కృష్ణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ . కృష్ణ డాక్టర్ పద్మ , డాక్టర్ భాస్కర్ నాయక్ , డాక్టర్ బ్లెస్సీ, గోపాలకృష్ణ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అర్కే స్పోర్ట్స్ కరాటేడూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఇటీవలే నిర్వహించిన ఎంపీ కప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కటా కేటగిరీలో గ్రాండ్ ఛాంపియన్ సాధించిన విద్యార్థులను డీఎస్పీ వెంకటేశ్వర్లు సన్మానించారు.స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ క్యాటగిరి లో వర్షిని. బ్రౌన్ బెల్ట్ క్యాటగిరి లో నవ్య. కలర్ బెల్ట్ క్యాటగిరిలో ఆరాధ్య. వినూత్న అమ్మాయిల విభాగంలో గ్రాండ్ ఛాంపియన్ సాధించగా, అబ్బాయిల విభాగంలో బ్రౌన్ బెల్ట్ కేటగిరిలో రాహుల్, కలర్ బెల్ట్ క్యాటగిరి లో రేవంత్, గణేశ్ ,వైట్ బెల్ట్ క్యాటగిరి లో రితిక్ లు గ్రాండ్ చాంపియన్లుగా నిలిచినట్లు తెలిపారు.డిఎస్పి వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అకాడమీ అడ్వైజర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అడవిపందికి కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు.

నవతెలంగాణ-నవాబ్‌పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి వస్తున్న కారుకు అడవి పందులు ఢీకొని కారులో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయిన సంఘటన సోమవారం రాత్రి 9.30గంటల సమయంలో చోటు చేసుకుంది.రోడ్డు మార్గంలో వెళ్లే వాహనదారులు వెంటనే చూసి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం108వాహనాన్ని పిలిపించి జిల్లా ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.క్షతగాత్రులు చౌదరిగూడెం గ్రామానికి చెందిన గట్టప్పగారి శివలింగం, డ్రైవర్ యాదయ్య లుగా గుర్తించి సంబంధించిన వెంటనే ప్రమాదంపై అతని తమ్ముడు మల్లికార్జున్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

క్లాస్ మెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నవాబుపేట



మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు బంటు చెన్నయ్య కుటుంబసభ్యులగు నిర్మాలమ్మ (మృతుని భార్య) కు మంగళవారం నాడు 1991-92 బ్యాచ్ కు చెందిన 32 మంది క్లాస్ మెంట్స్ ముప్పై నాల్గువెల రూపా యలు(34,000) అందించారు. ఇట్టి రూపాయలను వాడు కోకుండా మృతుడు చెన్నయ్య పేరుమీద ఏదైన వస్తువు (సొమ్ము)చేసుకోవాలని సూచించారు. గత నెల 23 న మరణించినప్పుడు చెన్నయ్య అంతిమయాత్ర లో కొంత మంది పాల్గొని, దహన సంస్కారాలలో పాల్గొని,ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో క్రింది గెరి పెద్దమనిషి బోయిని నర్సిములు,కుటుంబ సభ్యులు శ్రీనివాసులు (చెన్నయ్య అన్న),(చెన్నయ్య తమ్ముడు) క్లాస్ మెంట్స్ రవీందర్ రెడ్డి,సత్యం,రాఘవేందర్ గౌడ్, యాదయ్య, రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్, ఆనంద్, జామీల్, అజ్మత్,నర్సిములు, నర్సిములు ,ప్రేమరాజు, కృష్ణయ్య,కృషయ్య గౌడ్,వెంకటయ్య పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు యువత కృషి చేయాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మనుషులలో భయం పుట్టిస్తున్న క్యాన్సర్ యువత కృషి చేయాలని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం ఎన్టీఆర్ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలోప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపైరింగ్ ఉమెన్ త్రూ క్యాన్సర్ అవేర్నెస్ ఫోకస్ ఆన్ ప్రివెన్షన్ అండ్ ట్రీట్మెంట్ ఆప్షన్ అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత శ్రేయస్సు యువత మీద ఆధారపడి ఉంది కాబట్టి సమాజానికి క్యాన్సర్ మీద అవగాహన కల్పించి, నివారణకు కృషి చేయగల సామర్థ్యం నేటి యువతలో ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ,బిల్వకంటి రాజకుమార్ ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మా అనురాధనా అమీనా ముంతాజ్ హడబ్ల్యూసి కన్వీనర్ వాసంతి ఐ కి ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి డబ్ల్యు సి కమిటీ సభ్యులు ఇతర అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చిన్నతేరు

జడ్చర్ల:జడ్చర్ల మండలం గంగాపురం శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామి వారికి మనోహరమైన రెండు సేవలతో పాటు స్వామి వారికి పుష్పరథము (చిన్నతేరు)ను ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా స్వామి వారికి మనోహరమైన రెండు సేవలలో శేషవాహన సేవ, హంసవాహన సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రాత్రి 10 గంటలకు స్వామి వారికి పుష్పరథము (చిన్నతేరు) కార్యక్రమాన్ని నిర్వహించారు. పుష్పరథము సందర్భంగా స్వామివారి, అమ్మవారి విగ్రహాలను గ్రామంలో ఘనంగా ఊరేగించారు. ఆలయ ఈవో దీప్తిరెడ్డి, అనువంశిక ధర్మకర్త గోకుల్, ఆలయ ట్రస్టీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని హన్మసానిపల్లి కూచూర్ దొడ్డి పల్లి గ్రామాల ప్రజలు తమ కాలనీలలో త్రాగునీటి సమస్యలు ఉంటే సంబంధించిన గ్రామ మండల అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు.మంగళవారం సంబంధించిన గ్రామాలలో పర్యటించి పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై ఆరా తీశారు.పంచాయతీ కార్యదర్శిలు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకొస్తే సంబంధించిన అధికారులను పంపి తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ భద్రు నాయక్ నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీర్ శమీవుల్లాఖాన్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

హోం గార్డ్‌ని ప్రశంసించిన జోన్-7 జోగులాంబ డీఐజీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జోగులాంబ జోన్ పరిధిలో ఉత్తమ విధులు నిర్వహించిన హోమ్ గార్డ్ నరసింహులు డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ ప్రశంసించారు. మంగళవారంజోన్-7 జోగులాంబ కార్యాలయం అభినందించారు.ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ, "హోమ్ గార్డుల సేవలు పోలీస్ విభాగంలో ఎంతో కీలకమైనవని తెలిపారు. నిబద్ధతతో విధులు నిర్వహించే హోమ్ గార్డులను ప్రోత్సహించడం మా బాధ్యత, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయాలని అభిలషిస్తున్నాను" అని పేర్కొన్నారు.గుర్తింపు హోమ్ గార్డులలో మరింత ఉత్సాహం పెంచుతుందని, క్రమశిక్షణ, సమర్థతతో విధులు నిర్వర్తించే ప్రతి అధికారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

స్థానిక పోరుకు సన్నద్ధం

ఇచ్చిన హామీలను అమలు చేస్తూ... కులగణన పూర్తి చేసుకొని స్థానిక ఎన్నిక ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సమాయతం అవుతోంది.ఈనెల రెండో వారంలోనే నోటిఫికేషన్ పడుతుందన్న ఊహాగానాలు వస్తున్నాయి.ముఖ్యంగా జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ కులగణన పూర్తి కావడంతో రిజర్వేషన్లు తారు మారు అవుతాయని మాకు అవకాశం లబిస్తోందని ఆశావాహులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు సైతం నోటిఫికేషన్ రాగానే ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వచ్చిన రిజర్వు కాబడిన స్థానాలు మారవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

- కులగణన పూర్తి కావడంతో ఆశావాహుల్లో ఉత్సాహం
- బీసీలకు 46.25 లోకల్‌బాడీలో అవకాశం
- రెండో వారంలోనే ఎన్నికల షెడ్యూల్
- ఈలోగా హామీలను అమలు చేసే అవకాశం
- ఎన్నికలకు సమాయతం అవుతున్న అధికారులు





నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బీసీ గణన పూర్తి అయ్యింది. ఏ సామాజిక వర్గం ఎంతమంది ఉన్నారో లెక్కలు వచ్చాయి.స్థానిక ఎన్నికలకు ఉన్న ఆటంకాలు బీసీ గణనతో తొలగిపోయినట్లు అయింది. ఇప్పటికే ఏడాదికాలంగా సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారులు పాలను కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుబడిందని చెప్పవచ్చు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉండకపోవడం వల్ల తాగునీరు మొదలుకొని మురుగు కాలువలు చెత్త చెదారం తొలగింపు తదిత అనేక సమస్యలను గ్రామాలను పట్టిపీడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా బీసీ ప్రక్రియ తో ఒక ముందడుగు వేసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు అత్యవసరంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి బీసీ గర్నెతోపాటు దళితులకు ఏబీసీడీ వర్గీకరణ పంచాయతీ ఎన్నికలపై ఒక నిర్దిష్టమైన అభిప్రాయానికి రానున్నారు. దీంతో ఒకవైపు బీసీలు మరోవైపు ఎస్సీలు స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనుకున్న ఆశావాహులు ఆనందోత్సవాలతో ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 468 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో 461 వనపర్తి జిల్లాలో 255 నారాయణపేటలో 250 గద్వాల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్ని ఎన్నికలకు ముందే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నప్పుడు తెలుస్తుంది. మహబూబ్ నగర్ 169 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. వనపర్తి జిల్లాలో 114 నాగర్ కర్నూల్ జిల్లాలో 147 గద్వాల జిల్లాలో 141 నారాయణపేట జిల్లాలో 148 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ స్థానాలకు ముందు ఎన్నికల జరుగుతే పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయి.వీటితోపాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. జడ్చర్ల మున్సిపాలిటీ మినహా మిగతా మున్సిపాలిటీలన్నిటికీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నోటిఫికేషన్లు వెలువడడం మొదలయితే ఈ ఏడాదంతా ఎన్నికల సంవత్సరంగా పరిగణించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషనుకు సిద్ధమవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

బీసీలకు 46 శాతం అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల ప్రకారం బీసీలకు 46 శాతానికి పైగా స్థానిక సంస్థల్లో రిజర్వు అయ్యే వకాశాలు ఉన్నాయి. దీంతో ఇప్పటివరకు జనరల్ గా ఉన్న అధిక స్థానాలు బీసీలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. ఎస్సీ ఎస్టీలకు గతం కంటే కొంత రిజర్వేషన్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి తహతహలాడుతున్నారు.

ఏబీసీడీ వర్గీకరణతో : మాల మాదిగల మధ్య దశాబ్దాల కాలం పాటు తగాదాగా ఉన్న ఉన్న ఏ బీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుతో ఎట్టకేలకు అమలులోకి వచ్చింది. దీంతో మాదిగలు ఆనందం వ్యక్తం చేస్తుండగా మాలలంతా ఉద్యమ బాట పడుతున్నారు మంగళవారం శాసనసభ సమావేశంలో ఏబిసిడి వర్గీకరణతో పాటు కుల గణన. అంశాన్ని చర్చ పెట్టి అసెంబ్లీలో తీర్మానం చేస్తారు. దీంతో అనేక సందేహాలకు తెరపడనుంది.

ఏబీసీడీ వర్గీకరణ స్వాగతిస్తున్నాం



సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శరవేగంగా అమలు చేయడానికి పూనుకున్నారు. గిట్టని కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై బురదజల్లే పనిలో ఉన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా మా నాయకుడు రేవంత్ రెడ్డి ఏబీసీడీ వర్గీకరణ చేసి తీరుతారు. ఎవరికి ఎలాంటి సందేహం అవసరం లేదు.ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేసి సాధించుకున్న వర్గీకరణ అమలవుతుండడంతో కాంగ్రెస్ పార్టీని మాదిగలు ఆదరించాలని కోరుతున్నాం.

దేవని సతీష్ మాదిగ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

5 6 తేదీల్లో సుద్దాల హనుమంతరావు సాంస్కృతిక ఉత్సవాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోనే తొలి ప్రయత్నం గా సుద్దాల హనుమంతు సాంస్కృతి ఉత్సవాలు ఈనెల 5, 6 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా బాయ్స్ కాలేజ్ గ్రౌండ్ వేదికగా నిలుస్తున్నట్లు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజా వైద్యశాలలో మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైవిధ్య భరిత కార్యక్రమాలు లేనందున విద్యార్థుల్లో సృజన కొ రవడుతోందని, ఆ లోటును భర్తీ చేయడానికి ఇలాంటి వేదికలు ఎంతో అవసరమవుతాయని, ఇందుకుగాను సంస్కృతిక కమిటీ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. అత్యున్నత విలువలను , కళల్ని యువతకు పరిచయం చేసేందుకే రేపటి నుంచి రెండు రోజులపాటు పది అంశాలపై యువతతో సాంస్కృతిక కళా ప్రదర్శనలు పోటీలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని, పోటీల్లో విజేతలైన వారికి ప్రముఖ సినీ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ బహుమతులను అందిస్తారని ఆయన వెల్లడించారు. సంస్కృతిక ఉత్సవాల వేదిక అధ్యక్షులు బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ మహబూబ్నగర్ పట్టణంలోని కళాశాల విద్యార్థులు, యువత, పట్టణ ప్రజలు ఈ సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల కు లాభాలు చేకూర్చే బడ్జెట్

• వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



నవతెలంగాణ-మహ బూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలను ముంచి కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు.. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అసంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి హజరై మాట్లాడుతూ ..గ్రామీణ ప్రాంతాల్లో పేదల వలస నివారణ కొరకు వచ్చినటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి" గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే ఉన్నదన్నారు. ఇంకా అదనంగా పెంచలేదన్నారు. మా వ్యవసాయ కార్మిక సంఘం తరపున సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 800 రూపాయల ఇవ్వాలని దేశ వ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారని, అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలన్నారు.భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నదన్నారు. రైతుల సమస్యలపైన, కనీస మద్దతు ధరపైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారని మండిపడ్డారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు కూడా ఈ బడ్జెట్లో 76 వేల కోట్లు కుదించడమంటే పేదల పట్ల ప్రభుత్వానికి వ్యతిరేకత పెరిగిందన్నారు. మరి రాష్ట్రంలో 8 మంది ఎంపీ ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నరాష్ట్రానికి తెచ్చింది ఏమి లేదన్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్‌లా ఉందన్నారు.బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది.బీహార్ ,ఆంధ్రప్రదేశ్ మద్దతోనే నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బీజేపీ రాజకీయ ప్రయోజన బడ్జెట్ అని విమర్శించారు ఈ సమావేశం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడియాల మోహన్, పి జగన్, నాయకులు హన్మంతు, భగవంతు, యాదయ్య, శివలిలా దున్న ఖాదర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై పర్యటన



నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబుపేట మండల కేంద్రంలో ఎరుకలగేరి నందు జేకె ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ వార్డు నెంబర్ ఎరుకల శ్రీను ఇంటి నుండి ఎరుకల ఈశ్వరయ్య ఎరుకల ఎల్లయ్య ఇంటి వరకు పాడైన మంచినీటి పైపులైను తీసివేసి కొత్తగా లైన్ ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో నవాబ్ పేట అభివృద్ధి కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు ఉపాధ్యక్షులు నిరంజన్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి మూడు రోజుల జైలు

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల పరిధిలోని పిచ్చకుంట్ల వెంకటేష్ తండ్రి పిచ్చకుంట్ల బచ్చన్న కాకర్లపహడు గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి తన మోటార్ సైకిల్ నడుపుతుండగా నవబుపేట్ ఎస్సై విక్రమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ నవపేట్ అంబేద్కర్ చౌరస్తాలో తనిఖీలు చేస్తుండగా మద్యం తాగి పిచ్చకుంట్ల వెంకటేష్ దొరికినాడని పిచ్చకుంట్ల వెంకటేష్ను మంగళవారం ఎస్సై విక్రం ఆదేశాల మేరకు రాజు గౌడు కోర్టు డ్యూటీ ఆఫీసర్, మహబూబ్నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ .శశిధర్ ముందు ప్రవేశపెట్టగా రెండు రోజుల జైలు శిక్ష 5000/- రూపాయల జరిమానా విధించగా 5000/- రూపాయలు జరిమానా కట్టనందున మరొక రోజు శిక్ష విధించి మొత్తం మూడు రోజులు పిచ్చకుంట్ల వెంకటేష్ కు జైలు శిక్ష విధించినారని ఎస్సై తెలిపారు.

దేవస్వామి మృతి ఉద్యమానికి తీరనిలోటు

• సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ



నవతెలంగాణ- వనపర్తి / ఆత్మకూరు

రిటైర్డ్ టీచర్, యూటీఎఫ్ జిల్లా నాయకులు ఏ. దేవస్వామి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. జాన్ వెస్లీ అన్నారు. వనపర్తి జిల్లా అమరచింత గ్రామానికి చెందిన ఉమ్మడి మహబూబ్ నగర్ యూటీఎఫ్ నాయకులు, నర్వ మండల ఉపాధ్యక్షులు దేవస్వామి ఆకస్మిక మరణించారు. మంగళవారం దేవస్వామి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతను ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ ధైర్యంగా ఉండాలని ఆయన కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ దేవస్వామి సంఘానికి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వనపర్తి జిల్లా కమిటీ తరపున దేవస్వామి కి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండీ మెహమూద్, జి ఎస్ గోపి, బాల్‌రెడ్డి, ఎస్ అజయ్,బి వెంకటేష్, ఆర్ఎన్ రమేష్,ఎస్ రాజు, శ్యాంసుందర్, బుచ్చన్న, సత్యం, కురుమూర్తి, నరసింహ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో బేటీ

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల ఎంపీటీసీల స్థానాలైనా 15 సెగ్మెంట్లలో ఎలాంటి అభ్యం తరాలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ,బీఆర్ఎస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఎంపీడీవో జయరాం నాయక్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా ప్రాతిపదికన మండలంలో ఉన్న 42 గ్రామపంచాయతీలో 50 వేలకు పైగా ఉన్న జనాభా ప్రకారం ఒక్కో ఎంపిటిసి స్థానానికి 3,500 ఓటర్లకు ఒక ఎంపీటీసీ స్థానం కేటాయించాలనే ప్రతిపాదనతో 15 ఎంపీటీసీ స్థానాలను అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.గతంలో రంగారెడ్డి జిల్లా నుంచి నవాబ్ పేట మండలంలో విలీనం చేసిన 12గ్రామ పంచాయతీలను తిరిగి చౌడాపూర్ మండలంలో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు సంబంధించిన 4 ఎంపీటీసీ స్థానాలు చౌడాపూర్ మండలంలో కలపడం జరిగిందని సూచించారు.కార్యక్రమంలో ఎంపీఓ భద్ర నాయక్ సూపరింటెండెంట్ గోవిందరెడ్డి, ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య యువత మాజీ అధ్యక్షుడు రాజశేఖర్, నర్సింహులు, మచ్చేందర్ ముణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి జాగాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి: సీపీఐ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వమే ఇంటి జాగాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణ పేదలకు ప్రభుత్వం ఇంటి జాగాలు కేటాయించాలని గత ప్రభుత్వ హాయంలో మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని, 523లో పట్టాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ కార్యాలయం నుండి అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వరకు పేదలతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్,డి.రాము, రైతు సంఘం నాయకులు చాంద్ పాషా, సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి కోట కదిరి నరసింహ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.పద్మావతి,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, సిపిఐ నాయకులులక్ష్మణ్,మహేష్,గూడుబాషా,రాములు, ఆనంద్,శ్రావన్ కుమార్, శివ,ఇందిరా,పద్మ,రాజేశ్వరి,లక్ష్మికళ, మంజుల,సంధ్యా,సత్యమ్మ, మాధవి, సరోజనమ్మ,కవిత, అరుణ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ శ్రీనుతో ప్రాణహాని

- డ్రైవర్ కృష్ణ.
- విలేకరులతో వేడుకున్న డ్రైవర్.

నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర గిరిజన నాయకులు సేవాలాల్ భక్తుడు శీను నాయక్ మన డ్రైవర్ ద్వారానే తనకు ప్రాణహాని ఉందని సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సేవాలాల్ డ్రైవర్ కృష్ణ మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సేవాలాల్ తో నాకు ప్రాణహాని ఉందని మోతేలాల్ అన్నారు. శ్రీను నాయక్ రెండు నెలల జీతం ఇవ్వాలనిఅడిగితే తన ఫోను గుంజుకొని తొమ్మిది రోజులు గడుస్తున్నప్పటికీ ఫోన్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్లినా తన ఐఫోన్తోటే కార్యకలాపాలు జరిపే వారని తనకు ఎలాంటి సంబంధం లేదని డ్రైవర్ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు మోతీలాలకు ఏమైనా జరిగితే శ్రీను నాయక్ బాధ్యుడని ఆవేదన వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | ఫిబ్రవరి 5, 2025 | www.navatelangana.com

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- అసంక్రమిత వ్యాధుల నివారణ విభాగం సందర్శన

నవతెలంగాణ - వనపర్తి



ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఆస్పత్రిలోని అసంక్రమిత వ్యాధుల నివారణ (ఎన్ సి డి) విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. అసంక్రమిత వ్యాధులపై రోగులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్నారు. క్యాన్సర్, బిపి, షుగర్ రోగులకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ బారిన పడి చికిత్స పొంది కోలుకున్న మహిళ సైదమ్మను కలెక్టర్ సన్మానించి, అభినందించారు. క్యాన్సర్ నివారణ కోసం కృషి చేస్తున్న సిబ్బంది, నర్సులను, వైద్యాధికారులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడుతూ వైద్యులు సమయానికి అందుబాటులో ఉంటున్నారా లేదా, సక్రమంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఆస్పత్రిలో ఉన్న ఫార్మసీ స్టోరును సందర్శించిన కలెక్టర్ వైద్యులు రాసి ఇచ్చిన చీటీలను తీసుకుని ఫార్మసీ స్టోర్ సిబ్బంది మందులు సరిగ్గా ఇస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు అన్ని మందులు ఇక్కడే ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం, ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగుల వార్డులోకి వెళ్లి వారికి మెరుగైన సేవలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ ఏ సమయానికి వస్తున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత డ్యూటీ డాక్టర్స్ రూమ్ ని సందర్శించి, బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపరింటెండెంట్ రంగారావు, ఎన్ సి డి వైద్యులు రామచంద్ర, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు పతకాల వెల్లువ

నవతెలంగాణ - పెబ్బేరు



తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ విద్యార్థులు ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ టీ నరేష్ కుమార్ తెలిపారు. జాహ్నవి 6వ తరగతి, హర్షవర్ధిని 6వ తరగతి, 8వ తరగతి తేజశ్రీ మెడల్స్ ను సాధించడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ వారిని అభినందించారు.

ఎన్నికల సామాగ్రి సరఫరా చేయుటకు టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

త్వరలో జరగబోయే మండలాల మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సామాగ్రి సరఫరా చేయుటకు ఆసక్తి గల సంస్థల యజమానుల నుండి టెండర్లు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ దరఖాస్తు ఫారాలను విడివిడిగా ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 8 మధ్యాహ్నం 4 గంటల వరకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఫారాలు లభి స్తాయని టెండర్ దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 8 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని ఫిబ్రవరి 10న సాయంత్రం నాలుగు గంటలకు ఈ టెండర్లు తెరవడం జరుగుతుందని తెలిపారు మరిన్ని వివరాలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పనివేళలో సంప్రదించవచ్చునని అని తెలిపారు.

మహమ్మద్ కుటుంబానికి రావుల చేయుత

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 10 వ వార్డుకు చెందిన ఎండి మహమ్మద్ మరణించిన విషయం తెలుసుకొని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపడం జరిగింది. బిఆర్ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ వేణు, సురేష్, అఖిల్, నగదును యండి మహమ్మద్ కుటుంబానికి అందజేశారు.

పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ -వీపనగండ్ల

పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి అవకా శాలు ఉన్నాయని పెబ్బేర్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు దశరథ్ నాయక్ నాగర్ కర్నూల్ పర్యాటక అధికారి కల్వరాళ్ల నరసింహ అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల కోర్సులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పాలిసెట్ పరీక్ష ఎలా అప్లై చేసుకో నీ ,ఉత్తీర్ణత సాధించాలి, పాలిటెక్నిక్ లో ఉండే కోర్సులు వాటి వల్ల పొందే ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజవర్ధన చారి ఉపాధ్యా య బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

29 ఇడ్ల కూల్చివేత ..

- చారకొండలో ఉద్రిక్తత

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో 167జాతీయ రహదారి నిర్మాణం కోసం గ్రామంలో ఊరి మధ్య రోడ్డు ఇరువైపులా ఉన్న ఇళ్లను కూల్చివేశారు.దీంతో ఉద్రిక్తతలో మంగళవారం చోటుచేసుకున్నది. బైపాస్ రహదారి నిర్మాణం కోసం జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై 29 ఇడ్లను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.400 మందికి పైగా పోలీసులు బందోబస్తు నడుమ కూలివేతలు చేపట్టారు.గ్రామం మధ్య నుంచి బైపాస్ తీసుకెళ్లడంపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు.ఆందోళనకు దిగిన వారిని చారకొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రెవెన్యూ అధికారులు జీఓ జారీ చేసి కూల్చివేతలు చేపట్టారు.నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు కూలుస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లలోని సామగ్రిని రైతు వేదిక ,పీఏసీఎస్ గోదాములకు సిబ్బంది తరలించారు.

మీకాళ్లు మొక్కుతా సారూ.. మా ఇళ్లు కూల్చొద్దు ..

చారకొండ మండలంలోని జడ్చర్ల–కోడాడ 167 హైవే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఇందులో భాగంగా బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ చారకొండకి చెందిన పలువురు వృద్ధులు పోలీసుల కాళ్లపై పడి కూల్చోద్దని వేడుకున్నారు.

బందుబస్తు మధ్య కూల్చివేతలు

సంబంధిత శాఖ అధికారులు జేసీబీలతో ఆ గ్రామానికి చేరుకోగా ,గ్రామస్తులు ,పలువురు,వృద్ధులు మహిళలు ఆందోళన దిగారు. తొలగింపు కార్యక్రమాన్ని తహసల్దార్ సునీత,సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ కూల్చివేతలు పర్యవేక్షించారు.

సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలని వినతి

నవ తెలంగాణ -పాన్‌గల్



సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలని పానగల్ ఎంపీడీవో కు మండల సీనియర్ మెట్ల సంఘం, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎం బాలయ్య నాయక్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో కొన్ని ఏళ్ల నుంచి సీనియర్ మెట్లుగా పనిచేయడం జరుగు తుందని వారికి ఎలాంటి వేతనాలు చెల్లించకుండా అరులైన వారిని మేట్లగా ఎంపిక చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చేసిందన్నారు. వారికి వేతనాలు చెల్లిస్తూ వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గిరిజన సంఘం సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నూతన గ్రామ పంచాయతీల సీనియర్ మెట్లు పాల్గొన్నారు.

నవజాత శిశువుల మరణాలను అరికట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- నవజాత శిశు మరణాలపై కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధా నంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దాని పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం, శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడం, పోషకాహార లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడుతూ శిశువు అత్యవసర స్థితిలో ఆస్పత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అత్యవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు.బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలిజిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై(తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్యవివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిపి సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డీసీపీఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలకు, రాజకీయ పార్టీల బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకొని జాబితాను సమర్పించాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకొని అట్టి జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. గోపాల్పేట్ మండల పరిధిలోని జింకల బీడు తాండ గెజిట్ లో ఘనపూర్ మండల పరిధిలోనిగా పేర్కొనబడగా, దానిని తిరిగి గోపాల్పేట మండలం గా సవరించడం జరిగిందని పార్టీ ప్రతినిధుల దృష్టికి తేవడం జరిగిందన్నారు. కొత్తకోట మండలం కని మెట్ట గ్రామంలో 12 వార్డులుగా గెజిట్ సవరించడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఎలక్ట్రో ల్ రోల్స్ పంపిణీ చేశామన్నారు. అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సూచించాలని ఆయన తెలిపారు.. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని, మ్యాపింగ్ చేయడంలో సహకరించాలని ఆయన సూచించారు. పార్టీ నుండి పోటీ చేసేటటువంటి వారి పేర్లు సంబంధిత ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో ముందుగానే సరిచూసుకోవాలని సూచించారు జిల్లాలో 15 మండలాలు 268 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 133 ఎంపీటీసీ స్థానాలు, 15 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 2436 వార్డులు ఉన్నాయని, మొత్తం 386621 ఓటర్లు ఉండగా 192465 పురుషులు, స్త్రీలు 194152, ఇతరులు నలుగురు గా ఉన్నట్లు జాబితా వివరాలు వెల్లడించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్వోలు గుర్తించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. సమావేశం అనంతరం కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమా వేశం అయ్యారు. ఎన్నికల కోసం ఎఫ్ఎస్‌టిఎస్ ఎస్ టి, వివిధ బృందాలకు సంబంధించిన సిబ్బంది జాబితాను తయారీ చేయాలని ఆయన అన్నారు, ఆర్వోలు ,ఏఆర్ఓ లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని ఆయన తెలిపారు.



రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్ : మాజీ మంత్రి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం లో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని మనోధైర్యాన్ని నింపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులలో ఆత్మస్థైర్యం నింపేందుకే అధ్యయ కమిటీ పర్యటన చేపట్టడం జరిగిందని, కెసిఆర్ హయాంలో రైతు రాజుగా ఉండేవాడని నేటి కాంగ్రెస్ హయాంలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఆయన అన్నారు, దగా పడినటువంటి రైతుల కష్టాలను సమస్యలను చూసి చెల్లించిన కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాధించారని 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, వంటి వినూత్న పథకాలను సృష్టించి నిమిషం పాటు కరెంటు కోత లేకుండా చేసి వ్యవసాయాన్ని పండగల చేశారని ఆయన అన్నారు. వలసలు వెళ్ళే ఎటువంటి రైతులు తిరిగి గ్రామాలలోకి వచ్చి పాడిపంటలతో కుటుంబాలు విలసిల్లేలా చేశారని, కానీ నేటి రేవంత్ సర్కార్ రైతు డిక్లరేషన్ పేరిట రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా 15000, ధాన్యంపై 500 బోనస్, కౌలు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేసిందని ఆయన అన్నారు. రైతు సంక్షేమ పథకాలను ఈయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సంవత్సర కాలంలో 418 రైతులు ఆత్మహత్య చేసుకోవడం విచారించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ పర్యటనలో రైతు కుటుంబాల బాధలు చూసి చలించి పోయామని, చిన్నారులు కన్నతల్లి కన్నీటి చుక్కలు తుడవడం చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని అన్నారు రైతులలో ఆత్మస్థైర్యం నింపి మీ తరపున టిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం అని ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజులలో రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, ఉపాధి రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని 14 నెలలు గడిచిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇచ్చిన హామీలను నెరవేర్చె వరకు ప్రజల తరఫున పోరాడుతామని ఆయన అన్నారు.

సీనియర్ మెట్ల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ - వీపనగండ్ల



పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు వీపనగండ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, నిరంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన కొత్త గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలను ఉపాధి పనులకు తీసుకువెళ్లి పనుల దగ్గర కొలతలు వేసి కూలీల తో పాటు వారు సీనియర్ మేట్లుగా పనులు చేయడం జరుగుతుందన్నారు. కూలీలతోపాటు 100 రోజుల మాస్టర్ లో వారికి పనులు కల్పిస్తున్నారు తప్ప, వారికి ఎలాంటి వేతనాలు ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి సీనియర్ మెట్లుగా పనిచేయడం జరుగుతుంది. కానీ వారికి ఎలాంటి వసతులు గాని వారి వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సెల్ ఫోన్ లో రీఛార్జి ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ సీనియర్ మెట్లు సమ్మెలో కొనసాగడం జరుగుతుందన్నారు. పాలక ప్రభుత్వాలు సీనియర్ మెట్ల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందారన్నారు. సీనియర్ మెట్లు చేస్తున్న సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించనున్నట్లు వారు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ జిల్లా అధికారులు స్పందించి సీనియర్ మెట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామిక పాలనలో అప్రజాస్వామిక అరెస్టులు



నవతెలంగాణ - వనపర్తి

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని న్యాయమైన సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బయలుదేరుతుండగా వనపర్తి ఆర్డిఓ కార్యాలయం ఎదుట స్థానిక పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మాజీ సర్పంచుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ అన్నారు. తమ అరెస్టులను ఖండిస్తూ రమేష్ యాదవ్, సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, కొంకలపల్లి మాజీ సర్పంచ్ జగదీష్, పాత తాండ మాజీ సర్పంచ్ గౌడ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడారు. సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం పూర్తయిన ఇప్పటికీ పెండింగ్ బిల్లులు పూర్తి చేయకుండా సర్పంచులను అష్ట కష్టాలు పెడుతున్నదన్నారు. బిల్లులు చెల్లించకపోతే రాబోయే ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొం టుందని హెచ్చరించారు.

సస్యరక్షణతో మందుల అవసరం లేదు: డాక్టర్



నవతెలంగాణ - మదనాపురం

వ్యవసాయంలో సస్య రక్షణ చేయడం వల్ల పురుగు మందులు వాడే అవసరం లేకుండా ఉంటు ందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం జీవ నియ ంత్రణ శాల శాస్త్రవేత్త డాక్టర్ రామ కృష్ణ బాబు తెలిపారు. మదనా పురం మండలంలోని నరసింగ పురం, ఆత్మ కూర్ మండల కేంద్రంలో మొక్క జొన్న, వంగ పంటల పై జీవ నియంత్రకాలచే సస్యరక్షణ అను ప్రదర్శన క్షేత్రాలను రైతు పొలాల్లో ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శన పట్ల రైతులు తమ సంతోషాన్ని తెలియ జేశారు.కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు రాజేంద్ర కుమార్ ట్,సురేష్ కుమార్, ఆత్మకూరు, నర్సింగాపురం రైతులు మహమ్మద్, బాలస్వామి, పాల్గొన్నారు.

సీసీ రోడ్లు డ్రైనేజీలకు నిధులు మంజూరు

నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని 11 గ్రామపంచాయతీ సీసీ రోడ్లు ,డ్రైనేజీల నిర్మాణానికి సి ఆర్ఆర్‌నిధుల నుంచి 2. కోట్ల 27 లక్షలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు అయ్యాయని మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొల్లారం గ్రామానికి 20 లక్షలు, గోపాల్దిన్నె 20 లక్షలు గోవర్ధనగిరి 15 లక్షలు కల్వరాల 26 లక్షలు పుల్గర్ చర్ల 40 లక్షలు రంగవరం 4 లక్షలు త సంపత్ రావు పల్లి 15 లక్షలు సంగినేని పల్లి 20 లక్షలు తూముకుంట 20 లక్షలు వల్లభాపురం 22 లక్షలు వీపనగండ్ల 25లక్షలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని వారు పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - వీపనగండ్ల

వీపనగండ్ల గ్రామానికి చెందిన వడ్డే బాలకృష్ణ గత నెల 28వ తేదీన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు వృత్తిరీత్యా కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారు. మృతుడి కుమా రుడు శంకర్ ప్రాణ స్నేహితులు 2016 ,17 పదవ తరగతి పూర్వ విద్యార్థు లు లు కలిసి పోగుచేసిన 11, 350 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యు లకు మంగళవారం అందజేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రాణ స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ - మదనాపురం



బాధితులకు మెరుగైన వైద్యం కోసం తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అభిమన్యురెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజక వర్గ శాసనసభ్యులు రెడ్డి ఆదేశానుసారం మదనాపురం మండలంలోని కొన్నూరు గ్రామంలో మంగళవారం అర్హులైన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు.వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, నాయకులు సతీష్ రెడ్డి,వెంకటస్వామి, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ నాగరాజు, చిన్నహనుమంతు,గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి,చిన్న అంజన్న,బుగ్గపల్లి గోపాల్,గ్రామస్తుల పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుల సమావేశం

ఆత్మకూరు :ఆత్మకూరు పట్టణంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ పార్టీల రాజకీయ నాయకులు అఖిలపక్ష సమావేశాన్ని ఎంపీటీవో శ్రీరామ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వివిధ గ్రామాల లోని ఓటరు జాబితా వివరాలను తెలియజేశారు అదేవిధంగా సవరణలు గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకొని గౌరవ వేతనం ఇవ్వండి

మదనాపురం : సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకొని గౌరవ వేతనం ఇవ్వాలని ఆయా గ్రామాల సీనియర్ మేటిలు కోరారు. మంగళవారం మదనాపురం మండల ఎంపీడీవో ప్రసన్న కుమారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్ఎంఎంఎస్ యాప్ వచ్చినప్పటినుండి సీనియర్ మేటీల హోదా లేదని, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఫోటో క్యాప్చర్ చేయాలని డిఆర్డిఓనే ఆదేశించినట్లు వివరించారు.సీనియర్ మేటీలు అనేది పరిధిలో లేదని గుర్తు చేసినట్లు చెప్పారు. జిల్లా సీనియర్ మేటిల ఆదేశానుసారం ఫోటో క్యాప్చర్ చేయడం నిలిపివేశామని, కనీసవేతనము ఇచ్చి గుర్తింపుని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ మేటీలు భాస్కర్, శ్రీరాములు, గౌతమ్, బడికిని రాజు, మోహన్, లక్ష్మణ్ నాయక్, నరేందర్, కృష్ణసాగర్, నరసింహ, గుమ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం ఫిబ్రవరి 05, 2025 www.navatelangana.com

క్షయ నిర్మూలనలో జిల్లా మరో ముందడుగు

• కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

క్షయ వ్యాధి నిర్మూలనలో జిల్లా మరో ముందడుగు వేసిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం బికే.లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు, ఎక్స్-రే సేవలు అందించడంతో పాటు, అవసరమైన మందులను పంపిణీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద వంద రోజుల క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుంచి మార్చి 17 వరకు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 60ఏళ్ల పైబడిన వ్యక్తులు, బీపీ, షుగర్ రోగులు, స్కూల్ విద్యార్థులు, గత ఐదేళ్లుగా క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులను గుర్తించి, నిక్షయ్ మొబైల్ వాహనం ద్వారా ఎక్స్-రే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, పాజిటివ్ ఫలితం వచ్చిన వారికి వెంటనే తెమడ టెస్టులు నిర్వహించి, తగిన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధిని నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం లో ఉండాలని, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు ముఖానికి రుమాలు అడ్డుపెట్టు కోవాలన్నారు. ప్రజలు టీబీ వ్యాధిని గూర్చి ఎలాంటి భయాందోళనలు చెందాల్సి న అవసరం లేదని, వైద్య, ఆరోగ్య శాఖతో పాటు జిల్లా టీబీ కంట్రోల్ శాఖ ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో బాధపడితే, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధికి మందు లు అందుబాటులో ఉన్నాయి. వైద్యుడు సూచించిన మందులను క్రమం తప్ప కుండా తీసుకోవాలి. టీబీ వ్యాధికి సమయానికి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని, ప్రజలు ఆత్మస్థైర్యంతో ఉండాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ తారాసింగ్, అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర, ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రమ్య, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాలలో ముందుండాలి : కలెక్టర్

నవతెలంగాణ-తాడూర్



యువత దేశానికి ఆదర్శం, యువత అన్ని రంగాలలో ముందుండి మంచి మార్గాలలో నడవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో డీవైఎఫ్ఐ-2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ ఉన్న మహనీయుల ఆశయాలను పాటిస్తూ ముందుకు నడిపించి యువత దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం యువత కృషి చేయాలని గుర్తు చేశారు. ప్రజలకు సమాజ మార్పుకు ఉపయో గపడే మంచి కార్యక్రమాలు డీవైఎఫ్ఐ యువజన సంఘాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు, సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వి.రవి, చంద్రశేఖర్, సుల్తాన్, మల్లేష్ పాల్గొన్నారు.

విలువైన మున్సిపాలిటీ స్థలం కబ్జా..?

• పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని చైతన్య కళాశాల ముందు ఉన్న విలువైన మున్సిపాలిటీ ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేశారు. తాగునీటి బావి లేదు. గ్రామపంచాయతీ, నగర పంచాయతీ ఉన్నప్పుడు ఈ బావిలో మోటార్ల ద్వారా ప్రజల కు తాగునీరు సరఫరా చేసేవారు. ప్రస్తుతం విలువైన స్థలం స్థలం చుట్టూ కొందరు వ్యక్తులు కాంపౌండ్ ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వడానికి, పారిశుద్ధ్య వాహనాల నిర్వాణకు నిధులు సమకూర్చడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అంతంత మాత్రంగానే ఆదాయం ఉన్న అచ్చంపేట మున్సిపాలిటీకి అధికారులు మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా ఈ స్థలాన్ని వినియోగిస్తే బాగుంటుంది. కానీ అధికారులు, చైర్మన్ ఆ దిశగా ఆలోచన చేయడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.



కొందరు కౌన్సిలర్లు ఈ స్థలాన్ని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా వినియోగించాలని సూచన చేసిన ప్పటికీ పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కొందరు వ్యక్తులు గత ఏడాది ఈ స్థలం చుట్టూ కంచ ఏర్పాటు చేసి వినాయకుని ప్రతిష్ఠించారు. గతంలో మున్సిపల్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అవిశ్వాస తీర్మానంతో బీఆర్ఎస్ చైర్మన్‌ను తొలగించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ గార్లపాటి శ్రీనివాసులును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. మున్సిపాలిటీ స్థలం కబ్జా గురించి పట్టించు కోవట్లేదని ఆరోపణలు వినిపి స్తున్నాయి. విలువైన మున్సిపల్ స్థలాన్ని ప్రజా ప్రయోజనా లకు ఉపయోగిస్తే బాగుం టుందని పట్టణ ప్రజలు చర్చిం చుకుంటున్నారు. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఈ స్థలంపై విచారణ చేసి స్థలం స్వాధీనం చేసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం గట్యాడిపల్లి గ్రామంలో గత నెల జనవరి 22 నుంచి 15 రోజుల నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రతిరోజు హోరాహోరీగా సాగుతుంది. మొత్తం తొమ్మిది జట్లతో 16 రోజుల నుంచి ఉదయం పండ్లు, మధ్యాహ్నం భోజనం, ప్రతి మ్యాచ్‌కు గ్లూకోస్ డీ డ్రింక్ లాంటి వసతులతో మంచి మేనేజ్‌మెంట్ సభ్యులైన చెన్నకేశవులు, వినోద్‌లతో డీజే సౌండ్ సిస్టంతో కామెంటరీ విధానాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ మ్యాచ్‌లను కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు సుమారు 3వేల ఖర్చుతో 16 రోజులకు గాను 50 వేలు ఖర్చు పెట్టి మ్యాచ్‌లను నిర్వహిస్తున్నట్లు మేనేజ్‌మెంట్ సభ్యులు తెలిపారు .బుధవారం ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగుతుందని క్రీడాభిమానులందరూ వచ్చి ప్రోత్సహించాలని మేనేజ్‌మెంట్ సభ్యులు కోరారు. ఈ టోర్నమెంట్‌లో బహుమతుల దాతలుగా మొదటి బహుమతి రూ.40వేలు కట్ట అనంతరెడ్డి, రెండో బహుమతి రూ.25వేలు రఘుపతి రెడ్డి, ట్రోఫీల బహుమతి రూ.20 వేలు కట్ట అచ్యుతారెడ్డి, క్రీడలకు దాతల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ - తిమ్మాజిపేట

విద్యార్థులు దాతల సహాయాన్ని వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని ఆవంచలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 66 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన విండో డైరెక్టర్ నరేందర్ రెడ్డి రూ.25వేల విలువైన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిలో మంచి గ్రేడ్ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం నరసింహ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోహనాచారీ, జంగయ్య, మోహన్ రెడ్డి, కృష్ణ, వెంకటయ్య, ముక్తార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రైతుపై అడవి పంది దాడి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రైతుపై అడవి పంది దాడి చేసిన ఘటన నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం టప్ప వెంకటస్వామి మొలచితలపల్లి గ్రామానికి చెందిన రైతు తన పొలంలో మొక్కజొన్న పంట వేసుకున్నాడు. మంగళవారం తెల్లారుజాము న దాదాపు 5గంటల సమయంలో ఇంటి దగ్గర నుంచి పొలం దగ్గరకు జొన్న చేను కావాలి వెళ్ళాడు. తన మొక్కజొన్న చేనులో అడవి పందులు పడి పంట నాశనం చేస్తుండగా పందుల భారీ నుంచి పంటను కాపాడుకొనే ప్రయత్నంలో అడవి పందిని వెళ్లగొటే ప్రయత్నం చేయగా ఆ సమయంలో పంది రైతుపై దాడి చేయగా కాలు, మెడకాయపై తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే కొల్లాపూర్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో నాగర్‌కర్నూలు ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు.

బైక్ అదుపుతప్పి కల్వర్టు ఢీ • వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల పరిధిలోని పాలెంలో ని వ్యవసాయ పరిశోధన కేంద్రం సమీపంలోని కల్వర్టును బైక్ అదుపు తప్పి ఢీకొన్న ఘటనలో బైక్‌పై ఉన్న మండలి వెంకటస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన మండలి వెంకటస్వామి నాగర్‌కర్నూల్ నుంచి బైక్‌పై వస్తుం డగా పాలెంలోని వ్యవసాయ పరిశో ధన కేంద్రం సమీపంలో ప్రధాన రహదారిలోని కల్వర్టును బైక్ అదుపుతప్పి వేగంగా ఢీకొట్టాడు. బైక్‌పై నుంచి ఎగిరి కల్వర్టులో పడిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే కింది నుంచి పైకి తీసుకొచ్చి 108కు సమాచారం ఇచ్చి చికిత్స కోసం నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తికి ఒక్క రోజు జైలు శిక్ష

నవతెలంగాణ - తెలకపల్లి

మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారువంగ గ్రామానికి చెందిన ఎండి. ఆరీఫ్ సోమవారం మండల కేంద్రంలోని లింగాల రోడ్డు వద్ద మద్యం సేవించి వాహనం నడుపుతుండగా మండల కేంద్రంలో ఆరీఫ్‌ను తనిఖీ చేయగా వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు తేలడంతో అతనిపై కేసు నమోదు చేసి మంగళవారం కోర్టు ముందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మద్యం తాగిన ఆరీఫ్‌కు రూ.2వేలు జరిమాన విధించడంతోపాటు ఒక్క రోజు జైలు శిక్ష వేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్సై తెలిపారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి

• ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-తాడూర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక, కూలీ, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని ప్రజా సంఘాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం లో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ మాట్లా డుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా లేదని దేశ అభివృద్ధి కాకుండా దేశ తిరోగమనంకు అద్దం పట్టేలా ఉందని, వెంటనే బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలకు నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి జి.లక్ష్మణ్ , జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.రామయ్య, జి.అశోక్, వ్యవసా య కార్మిక సంఘం నాయకులు సుభాష్ ఉన్నారు.





బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం : ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు పక్షపాత ధోరణి తో నిధుల కేటాయింపులో వివక్ష చూపిందని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో పర్యాటక, సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, పెద్దకొత్త పల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల వివక్ష చూపుతోం దని, తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రజలు 8 మంది ఎంపీలను గెలిపించిన కేంద్రంలోని ప్రభుత్వా నికి, గెలిచిన 8 మంది ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వ అభి వృద్ధి కోసం ఏలాంటి కృషి చేయలేదని తెలంగాణ అభివృద్ధి పట్ల, తెలంగాణ ప్రజల పట్ల వారికున్న ప్రేమ అనురాగం తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల మాజీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

పశువుల వ్యాధులకు చికిత్సలు చేయించుకోవాలి

• మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-తాడూర్

పశువులకు వ్యాధులు రాకుండా నివారణ చికి త్సలు చేయించుకోవాలని మండలం పశు వైద్యాధికా రి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధి లోని ఇంద్రకల్లు గ్రామంలో మంగళవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యం లో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించా రు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ నివారణ చికి త్సలు నిర్వహించారు. సకాలంలో ఎదకు రాకపోవ డం చూడి నిల్వకపోవడం వంటి వ్యాధులకు చికిత్స లు చేశారు. దూడలకు నట్టల మందు నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో రమేష్, జానయ్య, మల్లేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ గోపాల్, గోపాల మిత్రులు గోపాల్, జగత్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





తిమ్మాజిపేట : మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా 18 పశువులకి గర్భకోశ వ్యాధి చికిత్సలు, 27 పశువులకి సాధారణ చికిత్సలు నిర్వహించారు. 43 దూడలకి నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది విజయలలిత, తిరుపతయ్య, యాదగిరి, గోపాలమి త్రలు హరీష్, జగ్జీవన్, స్వామి, మైక్రో ల్యాబ్ కంపెనీ మెడికల్ రిప్ సురేంద్ర చారి, పాడి రైతులు ఉన్నారు.

వెంకన్న స్వామికి భక్తులు తులాభారం సమర్పణ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం పాలెంలోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తులాభారం సమర్పించి ప్రారంభించారు. పలువురు భక్తులు కూడా స్వామి వారికి తమ ఎత్తు బంగారాన్ని (పట్టిక బెల్లం) తులా భారం ద్వారా సమర్పించి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి తులాభారం ద్వారా తమ ఎత్తు బంగారాన్ని సమర్పిం చి స్వామి కృప కటాక్షాలకు పాత్రులు కావాలని చైర్మన్ కోరారు. రథసప్తమి కావడంతో ఆలయంలో అలువేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామిని దర్శిం చుకొని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పోటే త్తారు. ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకుండా గ్రామ యువకులు, వాలంటీర్లు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని వందలాది భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి తర్వాత చేపట్టనున్న రథోత్సవానికి (తేరు) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, ఆల య కార్యనిర్వహణ అధికారి చిలుకూరు రంగారావు తెలిపారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వేలా దిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గ కుండా పోలీసు బందోబస్తు, ప్రథమ చికిత్స కేంద్రం, మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి ఉచిత అన్నదానం అందిస్తున్నట్లు తెలిపారు. తులాభారంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఆలయ కమిటి సభ్యులు గాడి సురేందర్, సొప్పరి బాలస్వామి, కురుమయ్య, మాజీ వార్డు మెంబర్ ఐల రవీందర్ రెడ్డి, కొంకలి మదు, శ్రీనివాసులు, నరసింహ, నవీన్ తదితరులున్నారు.



రూ.2.50 లక్షల విలువైన లైట్లు అందజేత..

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన వర్కాల శ్రీరాములు అనే భక్తుడు తన భార్య జయ ప్రద జ్ఞాపకార్థం రూ.2.50 లక్షల విలువైన లైట్లను ఆలయానికి మంగళవారం అందజేసినట్లు ఈవో రంగారావు తెలిపారు. అంతకుముందు కూడా స్వామి వారికి రూ.5లక్షల విలువైన వెండి కిరీటం, కర్ణాభరణం, సూర్యకటారి, అమ్మవారికి వెండి కిరీ టం, కర్ణ ఆభరణాలు అందజేసి భక్తి చాటుకున్నారని ఈవో అన్నారు. శ్రీరాములు కుటుంబ సభ్యులకు ప్రధాన అర్చకులు కురవి రామనుజచార్యులు వేద మంత్రోచ్చరణలతో అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

'సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి అమలు చేయాలి'

నవతెలంగాణ-బిజినేపల్లి

ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు కరిగల్ల సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్షల డప్పులు.. వెయ్యి గొంతుకల సాంస్కృతిక కార్యక్రమానికి సంబంధిం చిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు మిద్దె బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం మహేష్, మండల ఉపాధ్యక్షులు నరసింహ, మాసయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

వంగూరు : సంఘాల ఆధ్వర్యంలో లక్ష డప్పు లు.. వేయి గొంతుకలు పోస్టర్ ఆవిష్కరణ మంగళ వారం గాజర గ్రామంలో 7న హైదరాబాద్ నగరం లో జరిగే ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టబోయే లక్ష డబ్బులు వేయి గొంతుకలు కార్యక్రమానికి అందరూ పాల్గొని విజ యవంతం చేయగలరని మందకృష్ణ మాదిగ చేపట్టి న ఎస్సీ వర్గీకరణ న్యాయమైన పోరాటానికి అందరి మద్దతు ఉంటుందని ప్రకటించారని చింతకుంట్ల సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజర గ్రామ నాయకులు కొమ్ము ముఖేష్, శ్రీకాంత్ చారి, కొమ్ము మల్లేష్, మల్లేష్ గౌడ్, కొమ్ము నిరంజన్, రాబోతు శివ, కొమ్ము వెంకటేష్, పరశురాములు, విశ్వనాథం, నాగరాజు, ఆంజనేయులు చారి, కేశముని రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : అన్ని రంగాల్లో అణచివేతకు గురై.. వెనకబడిన మాదిగ జాతి బిడ్డల్లో వెలుగులు నింపేందుకు గత 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పేరు తో అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మద్దతుగా మాదిగ జాతి మొత్తం ఏకం కావాలని.. అంతిమ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తాడెం చిన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొమ్మ రాజుపల్లిలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైద రాబాద్‌లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు కార్యక్రమం విజయవంతం కావాలని పోస్టర్ విడుదల చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







రాష్ట్రస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-తాడూర్

రాష్ట్రస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్‌లో ప్రతిభ చాటారని జడ్పీ హైస్కూల్ హెచ్ఎం అనిల్ కుమార్ రెడ్డి, కరాటే మాస్టర్ ఎర్రోళ్ల వెంకటస్వామి తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులకు కరాటే మాస్టర్‌కు సన్మానించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు అరవింద్ -గోల్డ్ మెడల్, చంద్రశేఖర్ -సిల్వర్ మెడల్, శృతి -సిల్వర్ మెడల్, మేఘన -బ్రోనజ్ మెడల్, కటాస్ విభాగంలో మెడల్స్ సాధించిన విద్యార్థులు ఆదిత్య వర్ధన్ -గోల్డ్ మెడల్, మణికంఠ -గోల్డ్ మెడల్, భానుతేజ -సిల్వర్ మెడల్, నరేష్ -సిల్వర్ మెడల్, జశ్వంత్ -బ్రోనజ్ మెడల్, శరత్‌కుమార్ -బ్రోనజ్ మెడల్, శ్వేతా -బ్రోనజ్ మెడల్, నాగేశ్వరి -బ్రోనజ్ మెడల్ సాధించారు.

వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని దుకాణలా సముదాయం దగ్గర వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించినట్టు సూపర్వైజర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రామకృష్ణ మాట్లాడుతూ వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా మ్యాపింగ్ విధానంతో హెచ్ఐవి ప్రాంత గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లోని క్లస్టర్ లింక్ వర్క్ ద్వారా హెచ్ఐవి, ఎస్‌టీఐ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ మెడికల్ క్యాంపులో 150 మందికి హెచ్ఐవి టెస్టులు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా హెచ్ఐవి అనేది ప్రమాదకరమైనది కాదని, ఇది నాలుగు విధానాల ద్వారా సోకుతుందని తెలిపారు. లైంగిక సంబంధాల ద్వారా ఎక్కువగా హెచ్ఐవి వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన ఎవరు భయభ్రాంతులకు గురికావలసిన అవసరం లేదని ఐసీటీసీ సెంటర్‌ల ద్వారా హెచ్ఐవి టెస్టులు చేయించుకుని పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏఆర్టీ సెంటర్ ద్వారా మందులు పొంది ఈ వ్యాధిని తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. అదేవిధంగా లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని సూచించారు. తప్పని పరిస్థితిలో కండోమ్స్ వాడాలి. వైఆర్‌జీ కేర్ ఆర్గనైజేషన్ ఎన్నో సేవలు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల లింకు వర్కర్ నాగరాజు, వివిధ క్లస్టర్ల లింక్ వర్కర్లు శివాని, చంద్రకళ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-వెల్దండ

రైతులు తాము సాగు చేసిన పంటలను వ్యవసాయ అధికారుల ద్వారా ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శోభారాణి అన్నా రు. మంగళవారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో రైతులు వేసిన పంటల ను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్ ఉన్నారు.

లక్ష డప్పులు.. వేయ్యి గొంతుకలు సభకు యువకుని పాదయాత్ర



నవతెలంగాణ-బిజినేపల్లి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు.. వేయ్యి గొంతుకలు సాంస్కృతిక మహా ప్రదర్శన ర్యాలీని విజయ వంతం చేయడానికి నాగర్‌కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి గ్రామానికి చెందిన వినయ్ అనే యువకుడు గగలపల్లి గ్రామం నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర గా బయలుదేరాడు. మంగళవారం మండల కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వినయ్ మాట్లాడారు. పాదయా త్రకు దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర నాయకులు కరిగళ్ళ సుదర్శన్, ఎమ్మార్పీ ఎస్ జిల్లా నాయకులు కరిగల దశరథం, దళిత జర్నలిస్టుల పోరం మండల అధ్య క్షులు మిద్దె బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం మహేష్, మండల ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా డప్పుల సంఘం నాయకులు లక్ష్మణ్, విజయ్ కాంత్, శివ, బీఎస్పీ మండల అధ్యక్షులు రామచందర్, రాములు, రాజేష్, నరసింహ తదితరులు మద్దతు తెలిపి స్వాగతం పలికారు.

తాడూర్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాల ని లక్షల డప్పులు.. వేల గొంతుకల సాంస్కృతిక ప్రదర్శన జయప్రదం చేయాలని నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామం నుంచి హైదరాబాద్ కు బయలుదేరాడు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీక రణ అమలు అయితే నాలాంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, అందులో భాగంగా లక్ష డప్పులలో నాది ఒక డప్పు, లక్షల గొంతుకలలో నాది ఒక గొంతు అంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

భార్య మృతికి కారణమైన భర్తకి పదేళ్ల జైలు శిక్ష, రూ. 25 వేల జరిమాన

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

మహేష్ కుమార్ వయస్సు 29 సంవత్సరాలు యద్గిరి జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి పై నేర నిరూపణ అయినందున నేరస్థునికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రు. 25 వేలు జరిమాన విధిస్తూ మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు ఫిర్యాదు దారుడు మంగలి భరత్ కుమార్ నారాయణపేట మండ లం సింగారం గ్రామానికి చెందిన తన చెల్లి అయిన భవానీ వయస్సు 21 సంవత్సరాలు, 2022 మే నెలలో కర్ణాటక, యాద్గిరి జిల్లాకు చెందిన మహేష్ కుమార్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. పెళ్లయిన రెండు, మూడు నెలల వరకు భార్యా భర్తలు బాగానే ఉన్నారని, తర్వాత మహేష్ కుమార్ అతని తండ్రి నారాయణ, తల్లి పార్వతమ్మలు అదనపు కట్నం, రెండు లక్షలు తీసుకు రావాలని, వంట పని, ఇంటి పని రాదని మా చెల్లెల్ని శారీరకంగా మానసికంగా వేధించడంతో పాటు కొట్టడం జరిగిందని తెలిపారు. అదనపు కట్నం తీసుకు రాకపోతే ఎక్కడన్నా వెళ్లి చావమని తన చెల్లెలును సూటిపోటి మాటలతో వేధించడం జరిగిందని ఫోన్లో నాతో మాట్లాడి బాధపడగా నేను తన చెల్లిని సింగారం గ్రామానికి తీసుకురావడం జరిగింది. తరువాత పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మాట్లాడిన వారిలో ఎలాంటి మార్పు రాలేదు, తేది 31 -5 - 2023న మా చెల్లెలు భర్త, అత్తమామలు మా ఇంటికి వచ్చి రెండు లక్షల కట్నం ఇవ్వమని లేదా చావమని చెల్లెల్ని బెదిరించి వెళ్లారని తెలిపారు. అదేరోజు రాత్రి అందరూ నిద్రపోయాక ఇంట్లో చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ విషయంపై అప్పటి నారాయణపేట ఎస్సై సురేష్ కుమార్‌కు నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అట్టి ఫిర్యాదు పై ఎస్ఐ కేసు నమోదు చేశారు. అప్పటి నారాయణపేట డీఎస్పీ సత్యనారాయణ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయగా, ప్రస్తుత నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య ఉత్తర్వుల మేరకు, సీఐ శివకుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ బి. కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ అధికారులు పిసి విజయ్ కుమార్, హెచ్ జి మీర్జా బేగ్ సాక్షులకు సమాన్లు అందజేసి అట్టి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నిందితుడిపై నేర నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండీ రఫీ తీర్పు ఇచ్చారని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్‌ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్‌నుఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి త్వరలో రివార్డ్ అందించనున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

విద్యార్థులకు ఆర్మీ ఉద్యోగాలపై అవగాహన

నవ తెలంగాణ - ఊట్కూర్



వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ అంజనేయులు ఆధ్వర్యంలో మండలంలోని బిజ్వార్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 ,10 వ తరగతి విద్యార్థులకు వివిధ రకాల కేంద్ర ప్రభుత్వ ఆర్మీ ఉద్యోగాల అవకాశాలపై అవగా హన సదస్సులో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వారియర్ సభ్యులు బలరాము ఆర్మీ అంజనేయులు ఉద్యోగంలో ఉంటూ ప్రస్తుత విరామ సమ యంలో జిల్లా విద్యార్థుల కోసం జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశా లలు తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నందుకు ఆర్మీ అంజనేయులు వారియర్ సభ్యులు బలరామును పాఠశాల ఉపాధ్యాయుల బృందం శాలవాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ,మహేష్ కుమార్,రమేష్ గోపాల్, నాగరాజు, గజలప్ప ,హర్షద్ , నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

24 గంటల్లో హత్య కేసును.. ఛేదించిన పోలీసులు



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేటటౌన్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో కేసు చేదించి నిందుతులను అరెస్టు చేయడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య నారాయణపేట పోలీస్ స్టేషన్ లో పత్రిక సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. నారాయణపేట పట్టణంలో సోమవారం (3 - 2 - 2025)న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన హత్యకు సంబంధించిన 5 గురు నిందితులను మంగళవారం అరెస్టు చేయడం జరిగింది. రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా, బయాన తాలూకా శీతల్పుర గ్రామానికి చెందిన వ్యక్తి తాను, తన యొక్క బామ్మర్ది విక్రమ్ సింగ్, తనకు తోటి అల్లుడగు కారు అను ముగ్గురు నాలుగు సంవత్సరాల క్రితం జీవనోపాధి కొరకు తెలంగాణకు వచ్చి మహబూబ్ నగర్ లో ఉండి టైల్స్ పని చేసుకుంటూ జీవించేవారు. అందులో ఫిర్యాది మహబూబ్ నగర్‌లో ఉండగా మిగతా ఇద్దరు నారాయణపేటలో ఉంటున్నారు. సోమవారం 9 గంటలకు నారాయణపేట నుంచి తమ్ముడు వరస అయిన కారు అనే వ్యక్తి ఫోన్ చేసి విక్రమ్ సింగ్ చనిపోయినాడని తెలిపాడు. ఈ విషయంలో మృతుడైన విక్రమ్ సింగ్ బస్టాండ్ నుంచి వెళ్తుండగా కొంతమంది పండ్ల వ్యాపారం చేసుకునే వ్యక్తులు మాదం బాలరాజు, చింత గోపి, దాసరి రాజు, గుర్మిట్కల్ నరేష్, ఎం.డీ రఫీ అనే ఈ ఐదుగురు వ్యక్తులు తన బామ్మర్దిని ఏదో అనుమానంతో కాలేజీ గ్రౌండ్లోకి తీసుకువెళ్లి కొట్టి చంపారని తెలిసినట్టు ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు కేసు ను సీఐ శివ శంకర్ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు ఛేదించి మంగళవారం సత్యనరాయణ చౌరస్తాలో 5 గురు నిందితులను అదుపులోకి తీసుకొన్నారు . నారాయణపేట పట్టణానికి చెందిన గోపి పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. గోపి వద్ద కొంతమంది పిల్లలు పని చేస్తుంటారు. గోపి తన పండ్ల వ్యాపారం అయిపోయిన తర్వాత రాత్రి సమయంలో తన పండ్లను జూనియర్ కాలేజీ గ్రౌండ్ కి పోయే దారిలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ గేటు సందులో రోజు పండ్లను భద్రపరుస్తాడు. ఈ క్రమంలో కొన్నిసార్లు తన పండ్లను ఎవరో దొంగిలించినట్టుగా గమనించాడు. దాని గురించి అతని స్నేహితుడైన పెయింటింగ్ పనిచేసే బాలరాజు కూడా గమనించి ఇట్టి విషయాన్ని ధ్రువీకరించాడు. తర్వాత గోపి వద్ద పనిచేసే రాజు, నరేష్ ,రఫీలు కలిసి ఈసారి అతను మళ్లీ దొంగతనానికి వస్తే, పట్టుకొని ఎలాగైనా కొట్టి చంపి ఎక్కడన్నా పడివేయాలి అనుకున్నారు. ఇలా చేస్తే ఎవరూ కుడా మళ్ళి దొంగతనానికి రారు. దొంగతనం చేయాలన్నా భయపడతారని పథకం వేసుకున్నారు. ఈ పథకంలో భాగంగా ఎవరైనా వస్తే కొట్టడానికి అనుకూలంగా ఐరన్ రాడ్, ప్లాస్టిక్ పైపులు కొన్ని, వాటిని వీరు పండ్లు దాచే స్థలంలోనే దాచి పెట్టుకున్నారు. ఆ క్రమంలో సోమవారం 4 ఫిబ్రవరి 2025 న తెల్లవారుజామున మృతుడు వీరు పళ్ళు దాచి ఉంచిన ప్రదేశం వద్ద ఉండడం గమనించిన బాలరాజు, వెంటనే ఫోన్లో రాజుకు, గోపికి సమాచారం అందించగా వారు నరేష్, రఫీలకు సమాచారం అందించారు. అందరూ కలిసి అందాజా నాలుగు గంటల ప్రాంతంలో వీరు పండ్లు దాచే ప్రదేశం వద్దకు చేరుకొని మృతున్ని అందరూ కలిసి కొట్టగా మృతుడు అప్పస్మారక స్థితిలోకి వెళ్ళాడు. తర్వాత మళ్లీ ఎక్కడ లేస్తాడు అని అతన్ని అక్కడే ఉన్న కిరాణా షాప్ ముందు పడుకోబెట్టారు. ఉదయం వరకు మృతుడు లేవకపోవడంతో అతని చనిపోయినట్లుగా భావించి ముందే వేసుకున్న పథకం ప్రకారం గోపి ఒక ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తాగి పడి ఉన్నాడని చేర్పించాడు. కానీ అతను అప్పటికే చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధరించంతో భయపడిన గోపి, మిగతా నలుగురు అక్కడి నుంచి పారి పోయారు. కేసు నమోదైన విషయం తెలిసి మంగళవారం నారాయణపేట పట్టణంలో సత్యనారాయణ చౌరస్తాలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మృతుని చంపడానికి ఉపయోగించిన ఐరన్ పైపు ప్లాస్టిక్ పైపు , కట్టెలను, వారి వద్ద నుంచి నేరం చేసేటప్పుడు వారు మాట్లాడిన 5 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసు ఛేదించిన అధికారులు, సిబంది, సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పీసీ లు రాములు, లింగమూర్తి, ఆంజనేయులులను డీఎస్‌పీ అభినందించారు .





మెనూ ప్రకారం.. మధ్యాహ్నం భోజనం అందించాలి

• ఎంపీడీవో ధనుంజయగౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

మెనూ ప్రకారం.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంపీడీఓ ధనుంజయగౌడ్ సూచించారు. మంగళవారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలను ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది బియ్యం నిల్వ ఉంచిన గది పరిశీలించారు. పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.. ఎంత మంది హాజరయ్యారు .. ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు.. ఎంతమంది హాజరయ్యారని,తదితర అంశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్‌ను పరిశీలించారు .అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

11కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలి

• అమీన్‌పూర్ గ్రామస్తులు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఓబ్లా పూర్ గ్రామం నుంచి అమీన్ పూ ర్ గ్రామం వరకు ప్రత్యేక 11కేవీ విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ అమీన్‌పూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాకాలంలో తరచు గ్రామంలో విద్యుత్ సమస్య ఏర్పడుతుందని, ఒక్కొక్కసారి రెండు, మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పడుతుందని పేర్కొ న్నారు. వీటి నివారణకు ప్రత్యేకంగా ఓబ్లా పూర్ నుంచి నారాయణపేట ప్రధాన రహదారి వెంట అమీన్ పూర్ గ్రామం వరకు 11 కేవీ విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి , గ్రామస్తులు రామిరెడ్డి , అంజప్ప , ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్, మహబూబ్, సలీం , అంజలప్ప , తిప్పన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుడి జన్మదినం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గ ముద్దుబిడ్డ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం తన నివాసంలో అభిమానులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదటగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి నివాసంలో కేక్ కట్ చేసి శాలుశాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నరసింహ నాయుడు పుష్పగుచ్ఛం,శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మక్తల్ టౌన్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు,మున్సిపాలిటీ మాజీ కౌన్సర్ ఎండీ .అన్వర్ హుసేన్,విష్ణువర్ధన్ రెడ్డి, బారసా పార్టీ సీనియర్ నాయకులు జుట్లశంకర్, కేటీఆర్ యువ సేన సోషల్ మీడియా అధ్యక్షుడు ఎన్.బీ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు ఎండీ .మన్నాన్, వన్నెకరి రాజు, ఎండీ .మైమూద్, శివారెడ్డి,జుట్లసాగర్, ఎండీసాధిక్, ఎండీ గాఫర్ పాల్గొన్నారు.

ఆహా.. ఏమి రుచి..!

• ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్‌లో రుచికరంగా వంటకాలు
• వంటకాలు రుచిగా ఉన్నాయంటూ ప్రజల ప్రశంసలు
• కుటుంబానికి ఉపాధి

నవ తెలంగాణ - ఊట్కూర్

ఇంద్ర మహిళ శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలలోని సభ్యులు ఏర్పాటు చేసిన ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్ లో శుభ్రతతో పాటు రుచికరమైన వంటకాలు తయారు కావడంతో తిన్నవారు ఆహా ఏమి రుచి అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎలాంటి కెమికల్స్ వాడకుండా చపాతి, అన్నం, సాంబారు, కూరగాయలు , చెట్నీ ఇంటి వంటలాగానే తయారు చేయడంతో ఈ క్యాంటీన్ ఉట్కూర్‌లో ప్రత్యేకత నిలిచింది. ఈ క్యాంటీన్‌కు వచ్చే కస్టమర్లు తృప్తిగా పప్పు అన్నం చపాతి తినడంతో పాటు రుచికరమైన వంటకాలు ఉన్నాయని నిర్వాహకులకు అభినందిస్తున్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఐదు లక్షల వ్యయంతో గత 2024 నవంబర్ నెల 28న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఇంద్ర మహిళ శక్తి క్యాంటీన్‌ను ప్రారంభం చేశారు. ఊట్కూర్‌లోని వినాయక మహిళా సంఘం సభ్యులు ఉమాదేవి ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ క్యాంటీన్‌లో ఇంట్లో ఏ విధంగా న్యాచురల్ వంట కాలు చేస్తారో ఆ విధంగానే ప్రజలకు పప్పు, అన్నం, చపాతి వంటకాలు చేసి అందించాలని లక్ష్యంతోనే కెమికల్ లేకుండానే వంటకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏ ప్రాంతాల్లోని హోటల్లో పప్పు అన్నం కొద్దిగా తిన్న కడుపు ఉబ్బటం లాంటి పరిస్థితి వస్తుం దని, దీనికి భిన్నంగా ఊట్కూర్ లోని ఇంద్ర మహిళ శక్తి క్యాంటీన్ లో తిన్న వారు రుచిగా ఉందని చెప్పుకుని తినే పరిస్థితి.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే...

గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు మంచి ఇంటి వంటకాలు మాదిరిగా తయారుచేసి ఇవ్వాలని ఆలోచనలతోనే ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్ ఐకేపీ ఏపీఎం నిర్మల తహసీల్దార్ చింతా రవి, స్థానిక గ్రామ పెద్దలు , మహిళా సంఘం సభ్యుల సహకారం, సూచన మేరకు.. ఇంద్ర మహిళ శక్తి క్యాంటీన్ నిర్వహించినట్లు నిర్వాహకురాలు పేర్కొంటున్నారు. మహిళా సంఘాల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహిస్తే మహిళలకు జీవని ఉపాధి లభిస్తుందని ఉద్దేశంతో క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు ఐకేపీ ఏపీఎం నిర్మల పేర్కొంటున్నారు.



పప్పు, అన్నం, చపాతి లభ్యం..

క్యాంటీన్ లో పప్పు అన్నం చపాతి ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకు లభిస్తుంది. ఆర్డర్ల పైన చికెన్ బిర్యానీ చికెన్ అన్నం తదితర వంటకాలు చేయడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో క్యాంటీన్లో అన్ని రకాల టిఫిన్లు ఇతర వంటకాలు చేయడానికి ప్రణాళికతో ముందుకు వెళ్లటం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. రుచికరమైన వంటకాలు అచ్చం ఇంటికి తలపించేలా వంటకాలు ప్రజలకు అందిస్తున్నామని పేర్కొంటున్నారు తక్కువ ధరకు ప్లేట్ అన్నం పప్పు 70 రూపాయలు. చపాతి 30 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందన్నారు క్యాంటీన్ నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ సెలవులు దినం క్యాంటీన్ తెరవడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు వివిధ గ్రామాల నుంచి ఆధార్ సెంటర్ లకు ఎంపీడీవో, తహసీల్దార్ వ్యవ సాయ శాఖ. పశు శాఖ ఐకెపి ఉపాధి కార్యాల యాలకు ప్రతినిత్యం వచ్చే ప్రజలు ఎక్కువగా క్యాంటిన్‌లో టిఫిన్ పప్పు అన్నం తినడం జరుగుతుందని సెలవులు దినాల్లో ప్రజలు ఎవరు రారని వీటిని దృష్టిలో ఉంచుకొని కార్యాలయాలు ప్రారంభం(ఉన్న) రోజులే క్యాంటీన్ ని నడపడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

కుటుంబానికి జీవనోపాధి..

క్యాంటీన్ ప్రారంభం చేయడంతో తమ కుటుంబానికి జీవనోపాధి కలిగిందని నిర్వాహకురాలు ఉమాదేవి పేర్కొంటున్నారు. ఏపీఎం నిర్మల తహసీల్దార్ చింతా రవి, మహిళా సంఘం సభ్యులు తనపై నమ్మకం ఉంచి సహకారం చేసి క్యాంటీన్‌ను నిర్వహించాలని చెప్పడంతో తాను ముందుకు వెళ్లడం జరిగిందని, దీంతో క్యాంటీన్ కొత్త మేరకు బాగా నడుస్తుంది. దీంతో మొత్తం ఐదు లక్షల రుణం తీసుకున్నాం. బ్యాంకు రుణం(కిస్తూ) కట్టడం మహిళా సంఘం లో రుణాలు(కిస్తూ) సకాలంలో కట్టడంతో పాటు చేసిన కష్టానికి తన కుటుంబం సంతోషంగా గడుస్తుందని పేర్కొన్నారు. ఐకేపీ తహసీల్దార్ తదితర అధికారులకు తను రుణపడి ఉన్నానని సంతోషం వ్యక్తం చేశారు.

చాలా సంతోషంగా ఉంది..



ఇంద్ర మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం చేయటం చాలా సంతోష కరంగా ఉంది. ఇంటి వంట కాలు మాదిరిగా ఉండడంతో క్యాంటీన్ మంచి గా నడుస్తుంది. దీంతో తమ కుటుంబంకు జీవనో పాధి కలిగింది. ఏపీఎం నిర్మల కృషితోనే ఈరోజు క్యాంటీన్ నిర్వహించడానికి ముందుకు వచ్చా ఆమెకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా.

- ఉమాదేవి, క్యాంటీన్ నిర్వాహకురాలు.





యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మండల పరిధిలోని అభంగాపూర్ గ్రామానికి చెందిన మీనాక్షి అలియాస్ మౌనిక రక్తహీనతతో బాధపడుతున్న సమయంలో ఆమె జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వైద్య నిమిత్తం కోసం మంగళవారం వస్తే డాక్టర్ బీ పాజిటివ్ రక్తం కావాలని తెలపడంతో ఆస్పత్రి వర్గీయులు సమయానికి రక్తం ఇవ్వాల్సి ఉండగా ఏదో సాకు తో ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ ఉంది సాయంత్రానికి రక్తం ఇస్తామని ఆస్పత్రి వర్గీయులు తెలిపారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళను కనికరించక పోవడంతో వెం టనే యువశక్తి ఫౌండేషన్ వారిని సంప్రదించారు. యువశక్తి ఫౌండేషన్ వారు వెంటనే ఆస్పత్రి లో సంబంధిత అధికారులను సంప్రదించినచో అదే సాకు చెప్పి ఇన్ఫెక్షన్ ఉంది అని తెలపడంతో కాల యాపన చేశారు. యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బి పాజిటివ్ రక్తం ఇవ్వడానికి యువకులు ముందుకు వచ్చారని, ఇన్ఫెక్షన్‌కు రక్తం ఇవ్వడానికి ఏమిటి లింకు అని ప్రశ్నించడంతో సమస్య సద్దుమణిగింది. తర్వాత స్పందించి రక్తం ఇచ్చినట్లు పేషంట్ కుటుంబీకులు తెలి పారు. సమయానికి యువ శక్తి ఫౌండేషన్ వారు రక్తం దానం చేయడంతో కుటుంబీకులు ప్రెసిడెంట్ ప్రవీణ్, మధు, యువ శక్తి ఫౌండేషన్ టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పేరుకు మాత్రమే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అని బోర్డు పెట్టినంతమాత్రాన వైద్యం కూడా అలాగే చేయాలని కొందరు ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు వాపోవుచున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వచ్చిన పేషెంట్లకు సరైన సమయంలో వైద్యం అందించాలని కోరారు. నారా యణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, మధు, యువశక్తి టీంకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌం డేషన్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బ్లడ్ డొనేషన్ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ల్యాబ్ టెక్నీషియన్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయాలశిఖరాలకు రూ.10 లక్షల విరాళం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని బహార్‌పేట వీధిలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులకు ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం హనుమాన్ దేవాలయం, చౌడేశ్వరి మాత ఆలయాల్లో రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయమైన హనుమాన్, చౌడేశ్వరి మాత దేవాలయాల్లో భక్తులు కోరిన కోరికలు నెరవేరుతున్నాయని తెలిపారు. దేవాలయాల్లో రెండు శిఖరాల నిర్మాణానికి రూ.10 లక్షలు ఖర్చు అవుతుందని, బాహర్ పేటవాసులు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బిస్మరాజ్ ఫౌండేషన్ తరపున ఆలయాల శిఖరాలకు రూ.10 లక్షలు చెల్లిస్తామని ప్రకటించారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామినిచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, బహర్ పేట ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములపై ఆరా

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని వక్ఫ్ భూములపై మంగళవారం సాయంత్రం వరకు వక్ఫ్ బోర్డు హైదరాబాద్ ట్రాన్స్ స్పోర్ట్స్ టీం ఆరాధీశారు. మండల కేంద్రంలోని ఓబ్లాపూర్ గ్రామ రోడ్డు క్రాస్ దగ్గర వక్ఫ్ భూముల్లో క్రీడామైదానం ఏర్పాటు చేయడంపై ఆరా తీసినట్లు సమాచారం. మండలంలోని వక్ఫ్ భూములను ఎవరూ కూడా అమ్మకూడదు, కొనరాదని సూచిం చినట్లు తదితర అంశాలపై నారాయణ పేటలో ఆర్డీవోకు, ఊట్కూర్ తహసీల్దార్ చింతా రవిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో వక్ఫ్ బోర్డు ట్రాన్స్ ఫోర్స్ టీం అధికారులు సభ్యులు ఆసిఫ్ ఖాన్ మొహమ్మద్ ఇబ్రహీం మహమ్మద్ అబ్దుల్ రియాజ్



మహమ్మద్ వజిత్ మొహమ్మద్ మహబూబ్ స్థానిక మాచి ఉప సర్పంచ్ ఇబాదుల్ రహమాన్, మాజీ వార్డ్ మెంబర్ ఇస్మాయిల్ , గట్ట మన్సూర్ హోటల్ ఖాలిక్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ - మరికల్

కృష్ణానది జలాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ కు, అందులోనూ ముఖ్యంగా నారాయణపేట జిల్లాకు దక్కాల్సిన నీటి వాటాలో జరుగుతున్న అన్యాయంపై ఈ నెల 6న (గురువారం) రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పాలమూరు అధ్యయన వేదిక నాయకులు వెంకట్రాములు, మేకల సుదర్శన్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మరికల్ యువక మండలి భవ నంలో సమావేశం ఉంటుందని, కోయిల్ సాగర్ బీమా-1 నీటిని పూర్తిస్థాయిలో సాధించ డానికి ఉన్న అవకాశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు, యువకులు, ఉద్యో గులు, మేధావులు, రైతులు సకాలంలో హాజరై సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

నేతన్న పొదుపు పథకం పున:ప్రారంభం

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లి"తెలంగాణ చేనేత అభయ హస్త పథకం"లి లో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి) పథకంను పునః ప్రారంభం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము/ సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి , దాన్ని సంబంధిత రంగుల అద్దకం/ డిజైనింగ్/ వార్పింగ్ /వైండింగ్ మరియు సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని, 18 సంవత్సరాలు పైబడిన వారు కనీసం 50శాతం చేనేత వృత్తి నుంచి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు . ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల 15వ తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుంచి 8శాతం ఆర్‌డీ- 1 కు జమ చేసుకోవాలని పేర్కొన్నారు. తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే 16శాతం వేతనాలను సంబంధిత ఆర్డీ - 2 ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితులలో ఆర్డీ డబ్బును 24 నెలలలోపు తీసుకొనుటకు అనుమతింపబడదని తెలిపారు . లబ్ధి పొందు చేనేత కార్మికుడు, సహాయ సంచాలకులు చేనేత, జోలి శాఖ వారు ఉమ్మడిగా ఆర్డీ - 1, ఆర్డీ -2 ఎస్బీ ఖాతాలను జాతీయ బ్యాంకులో తెరువాలని అన్నారు. ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారులు, అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

పూడ్చిన శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం



నవతెలంగాణ - గట్టు

హిందువాసి గ్రామానికి చెందిన కురువ చిన్న వీరన్న(30) గత రెండు నెలల కిందట మృతి చెందాడు. గట్టు ఎస్సై కేటీ మల్లేష్ కథనం ప్రకారం ఇందువాసి గ్రామానికి చెందిన కురువ చర్ల ఈరన్న 2 12 2024 రైచూర్ జిల్లా గ్రామానికి కూలి పనికి వెళ్లి అక్కడ అనుమాన స్పందనగా చనిపోయాడు ఆ రోజున చనిపోయిన శవాన్ని ఊరికి తీసుకొచ్చి పూడ్చారు. పలు అనుమానాలు ఉన్నాయని గత నెల 17న గట్టు పోలీస్ స్టేషన్లో తండ్రి కురువ వెంకటేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం ఉదయం మహబూబ్‌నగర్ నుంచి ప్రొఫెసర్లు వారితోపాటు తహసీల్దార్ సలీముద్దీన్ పూడ్చిన శవాన్ని బయటకి తీసి శవ పంచనామా నిర్వహించారు.

కంది కొనుగోళ్లపై నిబంధనలు సడలించాలి

- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న



నవతెలంగాణ - ధరూర్

రాష్ట్ర ప్రభుత్వం కందిపంట కొనుగోలుపై తీసుకోచ్చిన నిబంధనలను సడలించాలని బహుజన్ సమాజ్ పార్టీ ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. మంగళవారం మండలంలోని సోంపురంలో ఆయన పార్టీ నాయకులతో కలసి మాట్లాడారు.రైతులపై ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. రైతుల సంక్షేమం కాంగ్రెస్‌కు పట్టదని అన్నారు. రైతులపై ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరానికి 3 క్వింటాళ్ల 300 గ్రాముల కందినీ కొనుగోలు చేస్తామనీ నిబంధనలు పట్టడం రైతుల పట్ల ప్రభుత్వ నియంతృమేనని అన్నారు. ఎకరాకు మూడు క్వింటాళ్లకు పైగా పండించిన రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అదేవిదంగా ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే కంది గింజలను స్వీకరించాలని నిబంధనలు పెట్టడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. తేమ పేరిట రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర రూ. రూ.10 వేలు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను సడలించి రైతులు పండించిన ప్రతి కందిపంటను ప్రభుత్వమే గిట్టుబాటుధరకు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు, ఆజాద్, చంద్రశేఖర్, ముకేన్న, అశోక్ ఇతరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోన జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం భవిష్య భారత్ పార్ట్నర్ టీం ఈ విద్యలోక ఫౌండేషన్ తరపున 9వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే స్టడీ మెటీరియల్ అందించినందుకు భవిష్య భారత్ పార్ట్నర్ టీంకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు జావిద్, నర్సింలు, షరీఫ,ఈ విద్యాలోకా క్లాస్ అసిస్టెంట్ ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి భజన బృందానికి ప్రశంసాపత్రం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రథసప్తమి సందర్భంగా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్వాహకులు సోమవారం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోవింద నామాలు, సుప్రభాతం, భాగవత, పద్య పఠన, భక్తి గీతాలు, కవి సమ్మేళన, భజన కీర్తనలు పోటీలను నిర్వహించగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన శివాంజనేయ భజన బృందం భజన కీర్తనల పోటీలో పాల్గొని మూడవ బహుమతిని గెలుపొందినట్లు అంజనేయ భజన బృందం సభ్యులు బాలింగారెడ్డి, చిన్న నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొంది మూడో బహుమతి గెలుపొందినందుకు పాలెం వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ భజన కీర్తనలు పాడిన భజన బృందం బాలింగారెడ్డి, చిన్న నారాయణ, మాడి చెట్ల చంద్రయ్య, ఉదయ్ కుమార్, మారేడు యాదగిరి, చింతలగారి రాముడు, జి.శేఖర్, ఎస్.శేఖర్, కృష్ణ, జే.శేఖర్, లాలు, గాదే గౌరయ్య బృందం పాల్గొనట్లు తెలిపారు. ప్రశంసా పత్రాన్ని తెచ్చినందుకు గ్రామ ప్రజలు, పెద్దకొత్తపల్లి మండలం ప్రజలు అభినందించారు.

వంట సామాగ్రి సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బీసీ ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలు (12) అవసరమైన 18 రకాల వంటపాత్రలు, తదితర సామగ్రిని సరఫరా చేయడానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వీ.లక్ష్మినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.5,000లు, (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) రూ.1,00,000లును జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి, జోగుళాంబ గద్వాల వారి పేరుమీద డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారాలు ఫిబ్రవరి 5 నుంచి 10 మధ్య ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, జోగుళాంబ గద్వాల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. టెండర్లను ఫిబ్రవరి12 , 2025 మధ్యాహ్నం 3:00 గంటలకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ కార్యాలయం, జోగుళాంబ గద్వాల వద్ద తెరవనున్నారని పేర్కొన్నారు. గడువు తీరిన తర్వాత వచ్చిన టెండర్లను స్వీకరించబడవని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జోగుళాంబ గద్వాల వారికి ఈ టెండర్‌ను వాయిదా వేయడానికి లేదా రద్దు చేయడానికి పూర్తి అధికారముందని పేర్కొన్నారు. ఆదివారం సెలవు గమనించాలని తెలిపారు.

ఎకరాకు 6 క్వింటాళ్లను కొనుగోలు చేయాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య
- మద్దతుధర కోసం అలంపూర్ మార్కెట్‌యార్డ్‌లో రైతులతో కలిసి నిరసన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎకరాకు ఆరు క్వింటాళ్ల కందులను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ మార్కెట్ యార్డ్‌లో కంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురవపల్లయ్య రైతులతో కలిసి నిరసన తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది రైతులకు మద్దతు ధర కోసం ఆందోళన చేస్తే కూడా రాష్ట్ర క ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కంది ధరలు పడిపోయి ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కందుల కొనుగోలులో కోత పెట్టడమే ఇందుకు కారణం అన్నారు. మార్కెట్లో కందులకు ధర పడిపోవడంతో మద్దతు ధరకు కొనుగోలుకు కేంద్ర అనుమతి ఇచ్చిందని, ఎకరానికి మూడు క్వింటాళ్ళ మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సగటు దిగుబడి ఎకరానికి 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు ఉంటుందని, టీడీఆర్ 59 రకంతో అలం పూర్ రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు పండిస్తు న్నారన్నారు. సర్కార్ ఎకరానికి మూడు క్వింటాళ్లే కొనుగోలు చేస్తే మిగిలిన ఏడు క్వింటాళ్లను ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. సమస్యను గుర్తించి కొనుగోలును ఎకరానికి 3 క్వింటాల నుంచి 6 క్వింటాళ్ల పెంచాలని ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. వేరు శనగ, మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, ఈ పంటల ధరలు బాగా పడిపోవడంతో కనీసం పెట్టుబడి కూడా తేలని పరిస్థితి నెలకొనడంతో రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారన్నారు. గత సంవత్సరం మిర్చి క్వింటాల్‌కు రూ.25వేలు పలకగా ఈ సీజన్లో 12 వేలకు పడిపోయిందని, దీనికి తోడు మిర్చి పంటకు తామర పురుగు సోకడంతో దిగుబడి భారీగా తగ్గడంతో పాటు ధర అటు దిగుబడి సగానికి సగం పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. వేరుశనగ రైతులది మరొక గోస, గడిచిన పదేళ్లలో ఎప్పుడూ వేరుశనగ ధర పతనం కాలేదని, పల్లికి మద్దతు ధర రూ.6,783 ఉండగా వ్యాపారులు మూడు నుంచి ఐదువేలకు మించి చెల్లించక పోవడంతో అగ్రహించిన రైతులు రోడ్లపై ధర్నా, రాస్తారోకోలు చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడడం రాష్ట్ర సర్కార్ కు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, చాంద్ పాషా, రామాంజ నేయులు, తులసి గౌడ్, ఉరుకుందు, మాధవ్, రైతులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - ధరూర్

ఈ నెల 7న హైదరాబాద్ లో జరగబోయే వేల గొంతులు - లక్ష డప్పుల భారీ సాంస్కృతిక ప్రదర్శ నకు సంబంధించిన వాల్ పోస్టర్లను మండలంలోని నీలహళ్లి గ్రామంలోఎమ్మార్పీఎస్ మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షులు నీలహళ్లి చరణ్ మాదిగ చరణ్ మాదిగ అధ్యక్షతన మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7న ఎల్బీ స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నీలహళ్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జగన్నాథ్, జగన్ మాదిగ, రాము మాదిగ , మునెప్ప మాదిగ, బజరప్ప మాదిగ, గురువు ఈరన్న, హన్మంతు, గోవిందు, దెయ్యం జంగిలప్ప, తుపాకు ఆంజనేయులు, రమేష్, పవన్, ఎల్లప్ప, రేజప్ప, రామాంజనేయులు, నర్సింహులు, రంగస్వామి, గజ్జి నర్సింహులు, పర్శరాము, హర్షిత్ కుమార్, కొమ్ము భరత్ తేజ్, పాతపాలెం గోవిందు, ఎమ్మార్పీఎస్ యువకులు నాయకులు పాల్గొన్నారు.

'మదాసి/మదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చాలి'



నవతెలంగాణ - మల్దకల్

మదాసి/మదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆ కులానికి చెందిన వారు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మాదాసి కురువ, మాదారి కురువ విద్యార్థులకు విద్యకు దూరం చేస్తూ ప్రభుత్వం రెవెన్యూ అధికారులు చులకన భావంతో చూస్తూ సమాజంలో పద్మశాలి అనే కులంను ప్రజలు శాలోల్లు అని పిలిచినట్లుగా మదాసి కురువ/మదారి కురువ కులంను కూడా సాధారణంగా ప్రజలు కురువోల్లు అని పిలుస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తమ కులం కురువ బీ.సీ బి సీరియల్ నెంబర్ 11 అని తప్పుడుగా కుల పత్రాలు అందించారన్నారు. ప్రస్తుతం తమ కులమే కానటువంటి కురుబ, కురుమ అనే సర్టిఫికెట్లు ఇచ్చి మళ్లీ అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ విషయమై మేము మాదాసి కురవలమని తమకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోరారు. గ్రామంలో పంచనామా చేసి పంచులు అందరూ దరఖాస్తు చేసిన అభ్యర్థులు మదాసి కురవలు, 2024 కులగణనలో కురువగా పిలవబడే వారందరూ కూడా మదాసికురవలం అని నమోదు చేసుకున్నారని చెప్పిన కూడా 1997రూల్స్, 1993 చట్టంకు విరుద్ధంగా తప్పుగా పంచనామా రాయటానికి సిద్ధపడ్డారన్నారు.మదాసి కురువ /మదారి కురువ సర్టిఫికెట్ అందించకపోవడంతో పిల్లలను గురుకుల అప్లికేషన్ చేయలేక పోతున్నావని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమక్షంలో పంచనామా రాసి మదాసి కురువ/మదారి కురువ అని గుర్తించి ఎస్సీ కుల పత్రాలు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జోగు లాంబ గద్వాల జిల్లా మాదాసి కురువ /మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లూరు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ రామాపురం తిక్కయ్య, మాన్దొడ్డి మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయిలదిన్నె తిక్కయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె తిరుమలేష్ , కార్యవర్గ సభ్యులు తిమ్మాజిపల్లి నరసింహులు, కే వెంకటేష్, కే భజరన్న, కే మదిలేటి, కె వీరేష్, ఎర్ర సవరణ, బాపని బావి గోవిందు, బాపని బావి తిమ్మ ప్ప, బాపని బావి రామాంజనేయులు, తప్పేట సవ రణ, నైబాయ్ పెద్దఈరన్న, ఊష్టపిత్తు సవరణ, వాగు బావి పరుశరాముడు, ఆలూరు మద్దిలేటి, చక్ర పాణి, డోలు ఆంజనేయులు, పెద్దొడ్డి రామాంజ నేయులు, నర్సింలు,తిమ్మప్ప, జయరాములు పాల్గొన్నారు.

వాసవీ, వాసవీ వనిత క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కల్వకుర్తి

వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వాసవీ క్లబ్ భవనంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా నీల కోటీశ్వర్, నీల స్రవంతి, కోశాధికారులుగా మాచిపెద్ది రవి కల్పనలు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథమ్, నాగేష్, గౌరవ అతిథులుగా ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కల్వ హరికృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామ కృష్ణ, జిల్లా గవర్నర్ విచ్చేసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం గవర్నర్ నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయిం చారు. ముఖ్య అతిధి మాట్లాడుతూ క్లబ్ నుంచి విస్తృత సేవలు అందించి క్లబ్‌ను ఉన్నత స్థాయిలో ఉంచి పలు అవార్డులు అందుకోవాలని నూతన కార్యవర్గానికి సూచించారు. కార్యక్రమానికి అతిథులుగా జిల్లా వైస్ గవర్నర్ కలిమిచెర్ల రమేష్, జిల్లా సెక్రెటరీ కోదండరాములు, జిల్లా కార్యదర్శి కండె కృష్ణ, రీజియన్ చైర్మన్ పోల చంద్రమౌళి, ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ నీల లింగం, కలిమి చర్ల గోపాల్, జిల్లా కో-ఆర్డినేటర్ గుగ్గిళ్ల శంకర్, జూలూరి సత్యం, జోన్ చైర్మన్ చిదిరే శ్రీనివాసులు విచ్చేశారు. పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, ఆవోప అధ్యక్షుడు సతీష్ గుప్త, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ కల్వ మనోహర్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య మహిళ సంఘం, యువ జన సంఘం అధ్యక్షులు గోవిందు మౌనిక, సంబు తరుణ్, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు, ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్స్, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ ఆర్యవైశ్య, అవోపా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి



ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి జననేత.. ఆపద్బాంధవుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన పోలే సుగుణమ్మ(50) అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ మండల నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం కింద రూ.5వేలు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు, డైనమిక్ లీడర్ వంగ సంతోష్ రెడ్డి రూ.5వేలు మొత్తం రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ధార దేవయ్య, మాజీ ఉపసర్పంచ్ కంఠం యాదయ్య, విజేందర్, బండి శ్రీకాంత్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



పోలీసులను అభినందించిన ఎస్పీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని ఎస్పీ టీ. శ్రీనివాసరావు అభినందించారు. కరీంనగర్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 క్రీడాల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 02 బంగారు పతకాలు, 01-కాంస్యం పతకం సాధించారు. పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు మంగళవారం ఎస్పీ టీ. శ్రీనివాస రావును జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రామాంజనేయులు (కానిస్టేబుల్) తైక్వాండో, వీర ప్రతాప్ రెడ్డి (సాయుధ దళ కానిస్టేబుల్) స్విమ్మింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ . ఓ సతీష్ కుమార్, ఆర్.ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి డైరీ బహుకరణ



నవతెలంగాణ - మల్దకల్

మండల పరిధిలోని కుర్తి రావులచెరువు జెడ్ పీ హెచ్ ఎస్ తెలంగాణ టీచర్ యూనియన్ నాయకులు మంగళవారం ఎస్పీ టీ. శ్రీనివాసరావుకు డైరీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు కె.బుచ్చన్న, మేడికొండ ఈశ్వర్, రాష్ట్ర నాయకులు మల్దకల్ మండల్ పాల్వాయి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, కే. కృష్ణయ్య గౌడ్, దామ రాఘవేంద్ర, కురువ గజేంద్ర, కుమ్మరి శ్రీనివాసులు, కురువ ఏకాంత్,గద్వాల మహబూబ్ బాషా, మొదలైన ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ తహసీల్దార్‌గా పీ.విజయభూపాల్‌రెడ్డి



నవతెలంగాణ - ధరూరు

జోగులమ్మ గద్వాల జిల్లాలోని అదనపు కలెక్టర్ ఆధీనంలో సోమవారం తహసీల్దార్‌ల బదిలీలు చేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండలానికి పీ విజయ భూపాల్ రెడ్డిని తహసీల్దార్‌గా నియమించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన్ని ధరూరు తహసీల్దార్‌గా నియమించడంతో ధరూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

గట్టు తహసీల్దార్‌గా సలీముద్దీన్



నవ తెలంగాణ - గట్టు

గట్టు నూతన తహసీల్దార్‌గా సలీముద్దీన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి గట్టు తహసీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ రైతులు, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఇక్కడ ఉన్న ఇన్ చార్జీగా ఉన్న తహసీల్దార్ వీరభద్రప్ప ఇటికెలకు బదిలీ అయినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని ఆకుల భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ రైతు మండల సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం చేశారు. ఆయన వెంట బాలస్వామి, దాసరాజు, శ్రీనివాసులు, మం గలి కృష్ణయ్య, గోపాల్‌రెడ్డి, సాయి,రిజ్వాన్, ప్రశాంత్, ఆనంద్ రెడ్డి ఉన్నారు.